జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం | 26 | మార్చి | 2025 ♦ పేజీలు :6

## కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఇఫ్తార్ విందు




**జగిత్యాల బ్యూరో, మార్చి 25, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్, జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ పవిత్ర మాసం సమాజంలో

మిగతా 2 లో...

- ప్రధాన పార్టీల కొత్త ప్లాన్స్ ఇవేనా?..
- విమర్శలు.. ప్రతి విమర్శలు, కౌంటర్లు.. ఎన్ కౌంటర్లతో ఇప్పటి వరకు సాగిన తెలంగాణ రాజకీయం
- ఇక కొత్త ట్రాక్ లోకి వెళ్లబోతోంది


2 లో..

## ఉగాది తర్వాత తెలంగాణలో...
# హై వోల్టేజ్ పాలిటిక్స్..!

తెలుగు వారి కొత్త ఏడాది ఉగాది తర్వాత అంతా అంతా ఫేస్ టూ ఫేస్.. నెక్ టూ నెక్ అనేలా హై వోల్టేజ్ పాలిటిక్స్ సాగబోతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే ప్రధాన పార్టీలు తమ కొత్త అస్త్రాలను సిద్ధం చేసుకుంటుంటే వాటిని ఎదుర్కొనేందుకు ప్రత్యర్థులు కౌంటర్ ప్లాన్ లు రెడీ చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ కు ఇచ్చిన ఏడాది గవుడు ముగిసిపోవడంతో ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు అధికార పక్షంపై సై అంటే సై అనేలా రాజకీయం చేసేందుకు సై అంటున్నారు. మూడు ప్రధాన పార్టీల మధ్య పొలిటికల్ వార్ నేపథ్యంలో ఈసారి ఉగాది పొలిటికల్ పంచాంగంలో ఎలాంటి టర్న్ లు.. యూ టర్న్ లు మరెలాంటి ట్విస్ట్ లు ఉండబోతున్నాయనేది ఇంట్రెస్టింగ్ గా మారింది.

♦ ధర్మపురి / రాజేష్ బొంగురాల, ప్రజాజ్యోతి



## రాయికల్ పట్టణంలో పర్యటించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**రాయికల్, మార్చి25, ప్రజాజ్యోతి:** రాయికల్ పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మరమ్మతుల పనులను పరిశీలించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాయికల్ పట్టణంలోని 3 వార్డులలో నీటి సమస్యను పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. శాశ్వత పరిష్కారంతో పాటు ప్రస్తుతం వేసవికాలం దృశ్య తక్షణమే పట్టణంలోని 3 వార్డులకు నీటి సమస్యను తీర్చాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పట్టణాలలో కానీ గ్రామాలలో కానీ త్రాగునీటి సరఫరా అనేది ప్రధానమైనటువంటి బాధ్య తఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో పట్టణాలకు ఉండే సౌకర్యం ప్యూరిఫైడ్ వాటర్ సప్లై కల్పించడంతోపాటు అదేవిధం అయినటువంటి గ్రామీణ ప్రాంతాలకు కూడా కల్పింపచేయాలని భావనతోని రాయికల్ మండల కేంద్రంగా రామోజీపేట ట్యాంక్ సమ్మర్ స్టోరీస్ ట్యాంక్ గా వినియోగించుకుంటూ అక్కడి నుండి రా వాటర్ ఇక్కడి ఫిల్టర్ బెడ్లో వాటర్ ప్యూరిఫైడ్ చేసి అప్పుడు

మిగతా 2 లో...

## గంజాయి నియంత్రణ పై
# పటిష్టమైన నిఘా ఉంచాలి.

- చట్టబద్ధంగా మంచిగా పని చేసినప్పుడు తప్పక గుర్తింపు వస్తుంది
- రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి ), మార్చి 25:** గంజాయి నియంత్రణ పై పటిష్టమైన నిఘా ఉంచాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మంగళవారం నాడు కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు,

మిగతా 2 లో...

## మున్సిపల్ ఆదాయం పెంచుకొని
# పట్టణాభివృద్ధికి కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 100% పన్నుల వసూలుకు ప్రత్యేక కార్యాచరణ
- వాస్తవిక బడ్జెట్ లను రూపొందించి వాటి అమలుకు కృషి చేయాలి
- ఆదాయం పెంచుకునేలా పట్టణాలలో పన్నుల
- రీ-అసిస్మెంట్ చేయాలి
- 3 మున్సిపాలిటీలు, రామగుండం కార్పొరేషన్ బడ్జెట్ తయారీపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి ), మార్చి 25:** అనవసర ఖర్చులు తగ్గించి, మున్సిపల్ ఆదాయాన్ని పెంచుకొని పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని

మిగతా 2 లో...

## కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఇఫ్తార్ విందు



(మొదటి పేజీ తరువాయి...)
ఒకరినొకరు గౌరవించుకునే స్ఫూర్తిని, సహనం, సహాయసహకారాలను పెంపొందించే గొప్ప సమయమని పేర్కొన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇఫ్తార్ విందుల వంటి కార్యక్రమాలు సామాజిక సమైక్యతకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత , ఆర్డీవో శ్రీనివాస్ , కలెక్టరేట్ పరిపాలన అధికారి హకీమ్ టిఆర్ఈఎస్ఏ అధ్యక్షుడు ఎండి వకీల్, టిఎన్జిఓ జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి వివిధ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు మరియు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాయికల్ పట్టణంలో పర్యటించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



(మొదటి పేజీ తరువాయి...)
అలం క్లోరిఫికేషన్ ద్వారా రాయికల్ పట్టణంతో పాటుగా పరిసర ప్రాంతాలకు త్రాగునీటిని అందించాలని బావనతోని నిర్మాణం చేపట్టడం జరిగింది అని అన్నారు. దీనిని వినియోగం లోకి తీసుకువచ్చే సమయంలోనే రాష్ట్రం ఏర్పడడం నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భగీరథ వాటర్ సప్లై స్కీం ద్వారా రాష్ట్రం అంత నీరు అందించాలని సంకల్పించడం దానితో నిర్మాణం పూర్తి చేయబడి ఉన్నటువంటి యొక్క సి.పి.డబ్ల్యూ.ఎస్ స్కిమ్ అన్ని కూడా వినియోగం నిలిపివేశారు. జగిత్యాల నియోజకవర్గానికి సంబంధించి రాయికల్ , పొలాస , బీర్పూర్ ఇవన్నీటిని కూడా ఆపరేషన్ వినియోగాన్ని నిలిపివేసి భగీరథ అని సరఫరా పొందడం దాని ద్వారానే త్రాగునీటి సరఫరా చేయాలని సంకల్పించారు. రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తదుపరి సి.పి.డబ్ల్యూ.ఎస్ స్కీమ్ కి సంబంధించి మన జగిత్యాల నియోజకవర్గం 3 రాయికల్ , పొలాస , బీర్పూర్ ఈ మూడు స్కీమ్స్ వినియోగం లేక ఉండడంతోని అవి మళ్లీ రెస్టరేషన్ కావడానికి మరమ్మతులకు నిదులు అవసరమని మరమ్మత్తులతో పాటుగా గతంలో క్లోరినేషన్ కేవలం లిక్విడ్ క్లోరినేషన్ ఉండే దానిని గ్యాస్ క్లోరినేషన్ గా మార్చడం జరిగింది గ్యాస్ క్లోరినేషన్ ద్వారా నీటిని శుద్ధి చేయాలని మరియు మరమ్మతులు అంచనా వేస్తే 3 స్కీమ్స్ కి సంబంధించి 14 కోట్లు అయింది. ఈ అంచనాని నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వారు జగిత్యాల నియోజకవర్గంలో భవిష్యత్తు లో త్రాగునీటికి సమస్య నివారణకు 14 కోట్ల రూపాయలు మంజూరు చేశారు అని అన్నారు. 14 కోట్లలో 4 కోట్ల 97 లక్షల రూపాయలు రాయికల్ ఫిల్టర్ బెడ్ క్లోరినేషన్ పైపు లైన్ లింక్ పైప్ లైన్ మరియు ఇతర మరమ్మతులకు కేటయించడం జరిగింది. ఏప్రిల్ 1 వరకు పనులు పూర్తి అయి నీటి సరఫరా జరిగే విదంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జగిత్యాల నియోజకవర్గం లోని ఫిల్టర్ బెడ్ పనుల మరమ్మత్తులకు 14 కోట్ల నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు వారి వెంట. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి గారు మరియు మండల స్థాయి నాయకులు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు ఉన్నారు.

# మున్సిపల్ ఆదాయం పెంచుకొని పట్టణాభివృద్ధికి కృషి చేయాలి..

(మొదటి పేజీ తరువాయి...)
జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్ లో 3 మున్సిపాలిటీలు, రామగుండం కార్పొరేషన్ బడ్జెట్ తయారీపై అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మున్సిపల్ ఆదాయ వనరుల పై కౌన్సిల్ సమావేశంలో చర్చ నిర్వహించి ఆదాయాన్ని పెంచుకునేందుకు తీసుకోవలసిన చర్యల పై దృష్టి సారించాలని అన్నారు. . మన మున్సిపల్ పరిధిలో ఆదాయాన్ని పెంచుకున్నప్పుడే మన వార్డులు డివిజన్లలో మరింత అభివృద్ధికి అవకాశం ఉన్నదని తెలిపారు. మున్సిపల్ ఆదాయం పెంచుకున్న సందర్భంలో మనకు కావాల్సిన అభివృద్ధి సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ 100% పన్ను వసూలకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం పట్టణాలను సుందరంగా, ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందనీ, ఇంకను ఆదాయ మార్గాలు పెంచుకున్నప్పుడు పలు రకాల, మరింతగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చని తెలిపారు. పట్టణాలలో ఆదాయం మార్గాలు పెంచుకునేందుకు పన్నుల అవసరమైన చోట రీ -అసెస్మెంట్ చేయాలని కలెక్టర్ సూచించారు. వ్యయాలు తగ్గించుకుంటూ, ఆదాయాన్ని జాగ్రత్తగా వాడుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమృద్దిగా అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలనీ తెలిపారు. పట్టణాలలో ప్రాధాన్యత ప్రకారం పనులు చేపట్టాలని , ప్రజల మౌలిక వసతుల కల్పన పనులకు ముందుగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి నియంత్రణ పై పటిష్టమైన నిఘా ఉంచాలి.

(మొదటి పేజీ తరువాయి...)
ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్ షీట్ కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది. సిపి మాట్లాడుతూ ప్రతి ఒక్క పోలీస్ అధికారి చట్టబద్ధంగా పని చేయాలని మంచిగా పని చేసినప్పుడు తప్పుక గుర్తింపు వస్తుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తు సమాచారం వుండాలని అన్నారు, ప్రతి కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని, ఎస్టీ ఎస్టీ కేసులలో న్యాయపరంగా పారదర్శకంగా విచారణ జరపాలనీ. ప్రతి పోలీస్ స్టేషన్లో అధికారులకు సిబ్బందికి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని రకాల సమాచారం పై అవగాహనా ఉండాలన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకొని సమాచార వ్యవస్థ ను పటిష్టం చేయాలనీ, సిసి కెమెరాలు జరిగే విషయాలను గుర్తించడం జరుగుతుందన్నారు. అదే ప్రజలతో మంచి సత్సంబంధాలను కొనసాగిస్తే బయట చర్చ జరిగే ప్రతి ముందస్తు సమాచారం తెలుస్తుంది అని అన్నారు. దొంగతనాలు జరగకుండా అధికా రులు నిరంతరం అప్రమత్తంగా వుం టూ, పెట్రోలింగ్ ముమ్మరం చేయా లని ప్రధాన చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవాలని సూచించారు . ప్రతి రోజు ఒక రెండు గంటల పాటు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు, బాధితులకు కేటాయించాలి, రెండు గంటలు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు, బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు సంఘటన స్థలానికి తప్పనిసరిగా వెళ్ళాలి. అప్పుడు క్షేత్రస్థాయిలో సమాచారం లభిస్తుంది అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో విలేజ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలి. కిందిస్థాయి సిబ్బందితో మర్యాదగా ఏలాంటి భేదాలు లేకుండా ప్రవర్తించాలి. పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు. గంజాయి నియంత్రణకు పటిష్టమైన నిఘా వ్యవస్థ ను ఏర్పాటు చేయాలని రవాణా చేసే వారిని గుర్తించాలి కేసులు నమోదు చేయాలి, గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలనీ ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా గంజాయి స్వాధీనం కేసులలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బంది కి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.



# సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు అవగాహన సదస్సు

- సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే www.cybercrime.gov.in నందు రిపోర్ట్ చేయండి
- 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చెయ్యండి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి) మార్చి 25:** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్., ఆదేశాల మేరకు రామగుండం విటిసి (ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్) గోదావరిఖని లో సైబర్ నేరాలపై, సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెడ్ కానిస్టేబుల్ ఏ. శంకర్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు బెట్టింగ్ లు, డిజిటల్ అరెస్ట్, మల్టీలెవెల్లింగ్ మార్కెటింగ్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల,ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, www.cybercrime.gov.in, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తేదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్ధాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా https://cybercrime.gov.in / ద్వారా ఫిర్యాదు చేయాలని బ్యాంక్ కస్టమర్ లకు సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం. శంకర్, శేక్ రియాజ్, పెద్దల సంతోష్, కానిస్టేబుల్స్, కీర్తి వెంకటేష్, తిరుపతి మరియు నిమ్మతి శ్రీని వాసు పాల్గొన్నారు.

## కిట్సోజన్ 2025 పోటీల్లో మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల విజయాలు



**రామగిరి, మార్చి 24 (ప్రజాజ్యోతి):** హుజురాబాద్‌లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి కిట్సోజన్ 2025 పోటీల్లో మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల బాలుర జట్టు రన్నరప్ స్థానం సాధించింది. అదనంగా షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో కూడా రెండవ బహుమతి గెలుచుకుంది. ఈ విజయాలను పురస్కరించుకుని, మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ ప్రత్యేక కార్యక్రమంలో విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మీరు సాధించిన ఈ విజయాలు కళాశాలకు గర్వకారణం. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని టోర్నమెంట్లలో పాల్గొని, కళాశాల ఖ్యాతిని మరింత పెంచాలని ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా గూడపు జనార్దన్ రెడ్డి నియామకం



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 26:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సీనియర్ బిజెపి నాయకుడు గూడెపు జనార్దన్ రెడ్డిని బిజెపి పార్టీ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా ఎంపి కయ్యారు ఎంపికకు కృషిచేసిన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి కి కేంద్రమంత్రి బండి సంజయ్ ఎంపీ ఈటల రాజేందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తా అన్నారు బిజెపి పార్టీ బలోపేతానికి పాటుపడుతున్నా.

# మోడల్ స్కూల్లో ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమ నిర్వహణ

- ఆకట్టుకున్న విద్యార్థుల పలు ప్రదర్శనలు
- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ అర్షిత్ కౌర్




**చిగురుమామిడి మార్చి 25 (ప్రజాజ్యోతి) :** ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులకు,విద్యార్థులకు కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం లభిస్తుందని,బెస్ట్ ప్రాక్టీసెస్ నూతన బోధన పద్ధతులను గూర్చి చర్చించడం కొత్తదనంతో కూడిన బోధన అభ్యసన సామాగ్రిని రూపొందించుకోవడం తద్వారా విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య బోధన అందుతుం దని ముల్కనూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్షిత్ కౌర్ తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ ఆదర్శ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమాన్ని చిగురుమామిడి మండలానికి చెందిన నాలుగు పాఠశాలలు ఎంపీపీఎస్ గాగిరెడ్డిపల్లి, కొండాపూర్, ఓగులాపూర్,ఉల్లంపల్లి విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ ఉపాధ్యాయులు,విద్యార్థులకు ఆదర్శ పాఠశాలలో ఉన్న వివిధ వనరులను గురించి వివరించారు.హోస్ట్ ఉపాధ్యాయులు పాఠశా లలో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్,ఒకేషనల్ కోర్సుల బ్యూటీ అండ్ వెల్నెస్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, ఫిజిక్స్,కెమిస్ట్రీ ల్యాబ్,బయాలజీ ల్యాబ్ ల లో విద్యా ర్థులు తయారుచేసినటువంటి వివిధ రకాల ప్రయోగాలను ఎగ్జిబిట్లను ప్రద ర్శించారు.విద్యార్థులు అటల్ టింకరింగ్ ల్యాబ్ లో తయారు చేసినటువంటి వివిధ వర్కింగ్ మాడల్ లను చూసి ఎంతగానో ఉత్తేజితులై నారు. ఉపా ధ్యాయులు తాము రూపొందించినటువంటి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ లను మరియు బోధన పద్ధతులను గూర్చి గెస్ట్ గా వచ్చినటువంటి ఉపాధ్యాయులతో చర్చించారు.నాలుగు గెస్ట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు విద్యార్థులు,హోస్ట్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విజేతలకు అభినందనలు

- నవోదయ ప్రిన్సిపాల్ మంగతాయారు

**చొప్పదండి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** నవోదయ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదలైన నేపథ్యంలో విజేతలకు నవోదయ ప్రిన్సిపల్ మంగతాయారు అభినందనలు తెలిపారు. గత జనవరి 18న నవోదయలో ఆరో తరగతి ప్రవేశం కోసం పరీక్ష నిర్వహించారు. గత ఫిబ్రవరి 8న 9వ తరగతిలో పరిమిత సీట్ల ప్రవేశానికి ప్రవేశ పరీక్ష నిర్వహించారు. కాగా పరీక్షల్లో విజేతలైన విద్యార్థులు అందరినీ ప్రిన్సిపల్ అభినందించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ముస్తాబాద్ మార్చి 25(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన రైతు వరద రాజయ్య ఇటీవలే గుండె పోటుతో మృతి చెందగా భార్య దినసరి కూలీ పనులు చేస్తూ జీవిస్తుంది.రాజయ్య హఠాన్మరణంతో భార్య పద్మ ఒంటరి అయ్యింది.బాధిత కుటుంబానికి అండగా ఉండాలని దాతలు ఆదుకోవాలని సోషల్ మీడియాలో గజ్జల రాజు కోరగా పలువురితో పాటు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి చేతుల మీదుగా 10,000 /- పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,కొండం రాజిరెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రామిరెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకుడు రంజాన్ నరేష్,దుబ్బాక రాజు,కొండల్ రెడ్డి,ఎద్దండి మహేందర్,అనమేని రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ప్రభుత్వం పొడగించాలి

- రియల్ఎస్టేట్ సంఘం జిల్లాధ్యక్షుడు రమేష్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి25:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఫీజు చెల్లింపు గడువును మరో నెల రోజులు పొడిగించాలని రియల్ ఎస్టేట్ ఏజెంట్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పాత్రికేయులతో రమేష్ మాట్లా డుతూ, ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని తాము స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఎల్ఆర్ఎస్ కింద క్రమబద్ధీకరించబడిన ప్లాట్లలో గృహ నిర్మాణ అనుమతుల ప్రక్రియ సులభతరం అవుతుందని, అలాగే నిర్మాణ అనుమతి ఫీజులో కొంత రాయితీ కూడా లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. అయితే, మార్చి 31తో గడువు ముగుస్తుండటంతో, ఆన్ లైన్ సర్వర్ సమస్యలు, నీటిపారుదల శాఖ, రెవెన్యూ, మునిసిపాలిటీల నుండి అనుమతుల జాప్యం కారణంగా చాలామంది దరఖాస్తుదారులు ఫీజు చెల్లించడంలో ఇబ్బందు లు పడుతున్నారని రమేష్ తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ప్రభు త్వం గడువును పొడిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మునిసిపల్ అధికారులు కూడా ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆయన కోరారు. ఎల్ఆర్ఎస్ పథకం అందరికీ అందుబాటులోకి వచ్చేలా చూడాలని రమేష్ ప్రభుత్వాన్ని కోరారు.

# హుస్నాబాద్ కు ప్రభుత్వ ఇంజనీర్ కళాశాల మంజూరు పట్ల హర్షం

- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్య వాదములు
- మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్



**చిగురుమామిడి మార్చి 25(ప్రజా జ్యోతి):** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో శాతవాహన యూనివర్సిటీ పరిధిలో రెండు కళాశాలలు మంజూరు చేయడం పట్ల జిల్లా ప్రజలు హర్షిస్తున్నారని కరీంనగర్ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో మీడియాతో రవీంద ర్ మాట్లాడుతూ హుస్నాబాద్ లో 44.12కోట్ల వ్యయంతో ప్రభుత్వ ఇంజనీ రింగ్ కళాశాల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారని,ఇందులో భవన నిర్మాణానికి 15.12 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. బీ.టెక్ నాలు గు కోర్సుల్లో ప్రతీ కోర్సుకు 60మంది విద్యార్థుల చొప్పున చదవడానికి అవకా శం ఉందన్నారు.అలాగే శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణములో 22.96 కోట్ల వ్యయముతో న్యాయ కళాశాల మంజూరు కాగా భవన నిర్మాణానికి 17.96కోట్ల నిధులు విడుదల చేశారు. ఈ న్యాయ కళాశాలలో మూడేళ్ళ ఎల్ ఎల్ బి, రెండేళ్ల ఎల్ ఎల్ ఎం కోర్సులకు అనుమతి ఇచ్చారన్నారు. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి యోగితా రాణా రెండు వేర్వేరు జీవోలను జారీ చేశారు. అంతేగాక రాష్ట్రములో ఏడు కొత్త నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారు కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరికి ప్రతిపాదించడం, అందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించడం, అందులో భాగంగా హన్మకొండ జిల్లా వంగరలో నవోదయ విద్యాలయం ఏర్పాటును పరిశీలిస్తామని చెప్పడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా కళాశాలల ఏర్పాటుకు కృషి చేసిన కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.

## హనుమాన్ మాల ధరించాడని విద్యార్థిపై దాష్టికం

- సెయింట్ ఆన్స్ పాఠశాలలో సిబ్బంది నిర్వాకం
- ఆందోళన చేపట్టిన బిజెపి నేతలు
- క్షమాపణలు చెప్పిన పాఠశాల హెడ్ మాస్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), మార్చి25:** హనుమాన్ మాల ధరించి పాఠశాలకు వచ్చిన విద్యార్థి పట్ల సిబ్బంది అనుచితంగా ప్రవర్తించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. దీనికి సంబందించిన వివరాలిలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాకేంద్రంలో రంగంపల్లిలో గల సెయింట్ ఆన్స్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి హనుమాన్ దీక్ష ధారణ చేశాడు. యధావిధిగా పాఠశాలకు వచ్చిన విద్యార్థిని బట్టలు విప్పి స్కూల్ యూనిఫాములో రావాలని ఆగ్రహం వ్యక్తం చేసిన పాఠశాల సిబ్బంది, బాలుడిని రెండుగంటలపాటు క్లాసు బయట నిలబెట్టారని తల్లిదండ్రులు మంగళవారం పాఠశాల వద్ద సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. విషయం తెలుసుకున్న భారతీయజ జనతా పార్టీ నేతలు పాఠశాలకు చేరుకున్నారు. సిబ్బందితో మాట్లాడగా వారు పొంతనలేని సమాదానాలు చెప్పడంతో పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. పలువురు నాయకులు మాట్లాడుతూ, ఉద్దేశ్యపూర్వకంగానే మాల ధారణ చేసిన విద్యార్థి పట్ల అనుచితంగా ప్రవర్తించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీక్షలో ఉన్న బాలుడిపట్ల అవమానకరంగా ప్రవర్తించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేఉఅలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా తాము చేసింది పొరపాటేనని మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటామని పాఠశాల హెడ్ మాస్టర్ క్షమాపణలు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పెద్దపల్లి సిఐ, ఎస్ఐ ఆందోళనకారులకు నచ్చజెప్పి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా, పాఠశాలలో జరిగిన సంఘటన ఒక్కసారిగా పట్టణంలో చర్చణీయంశమైంది.

## మతి స్థిమితం లేని మహిళకు సఖీ కేంద్రం భద్రత

- హైదరాబాదులోని అమ్మానాన్న ఆశ్రమానికి తరలింపు





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ,(ప్రజా జ్యోతి), మార్చి 25:** మతిస్థిమితం లేని మహిళను సఖి కేంద్రం అక్కున నేర్చుకుంది. మహిళా భద్రత కోసం హైదరాబాదులోని అమ్మానాన్న ఆశ్రమానికి తరలించారు. ఈ మేరకు మంథని వెం కటేశ్వర్లు, అయిత లక్ష్మీనరసయ్య, బొబ్బిలి సత్య నారాయణ లు మతి స్థిమితం కోల్పోయిన ఓ మహిళ ఎం బి గార్డెన్ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న దని , ఆమెకు తగిన న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి సఖి కేంద్రం సిబ్బందికి కేసును అప్పగించారు. సఖి కేంద్రం సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ధారవేణి స్వప్న మంగళవా రం నాడు ఎంబి గార్డెన్ పక్కన ఉన్నటువంటి మతిస్థిమితం లేని మహిళ దగ్గరికి వెళ్లారు. ఆమె పరిస్థితి దయనీయంగా ఉండడం గమనించి సఖి సిబ్బంది సఖి కేంద్రం నిర్వాహకురాలు దారవేని స్వప్న, ఐటీ శ్రీనివాస్ , సెక్యూరిటీ సందీప్ ,మల్టి పర్పస్ వర్కర్ కవిత, మరియు ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, పెద్ద పెల్లి పోలీస్ స్టేషన్ డబ్ల్యూ పిసి సుజాత శ్రీలతలు సేవాభావం కలిగిన పరమేశ్ ఇంకా చుట్టుపక్కల వాళ్ల సహకారంతో సఖి సిబ్బంది ఆమెకు స్నానం చేపించి, కొత్త దుస్తులు వేసి, టిఫిన్ చేయించి ఆమెను హైదరాబాదులో ఉన్నటువంటి అమ్మానాన్న ఆశ్రమం కు పంపించడానికి అన్నిసౌకర్యాలు ఏర్పాటు చేశారు, పెద్దపల్లి సఖి కేంద్రం అత్యవసర వాహనంలో తీసుకు వెళ్లడం జరుగుతుందని సఖి కేంద్రం బాధ్యురాలు తెలిపారు.

## విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలి

- ప్రజలకు చట్టాలపై అవగాహన పెంచాలి
- మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- జాతీయ సేవా పథకం ప్రారంభోత్సవంలో ఎస్సై బండి రాజేష్





**చిగురుమామిడి మార్చి 25 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని, విద్యార్థులు జాతీయ సేవా పథకంలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని ఎస్సై బండి రాజేష్ తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం వాగేశ్వరి మహిళా డిగ్రీ,పిజి కళాశాల వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంను ఎస్సై బండి రాజేష్ చేతుల మీదుగా మృతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఎన్ఎస్ఎస్ వాలంటర్లు సమాజంలో ఉన్న మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు చట్టాలపై అవగాహన లేక తప్పులు చేస్తున్నారని, వాటిపై ఎన్ఎస్ఎస్ ఇవ్వాలంటర్లు అవగాహన కల్పించాలని ఎస్సై పేర్కొన్నారు.విద్యార్థులు నిత్యం ఫోన్లతో కుస్తీ పడుతూ ఆన్లైన్ గేమ్స్ తో భవిష్యత్తును అందకరం చేసుకుంటున్నారని అన్నారు. అనంతరం వాలంటీర్లు పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి చెత్త చెదరని తొలగించారు.ఈ కార్యక్రమంలో ప్రణిది ఫౌండేషన్ చైర్మన్ బోయిని వంశి కృష్ణ చిగురుమామిడి మండల్ సెక్రటరీ బడుగు సంపత్,హై స్కూల్ నవాబ్ పేట్ హెడ్ మాస్టర్ రాజయ్య,ఏనుగల శ్రీనివాస్ రెడ్డి, అపోలో టైర్స్ ఏజెన్సీ ప్రోపైటర్, కుతురు రవీందర్ రెడ్డి,పిఎసియస్ డైరెక్టర్ చిగురుమామిడి వాగేశ్వరి మహిళా డిగ్రీ,పి జి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చెన్నోజు రమణాచారి , ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ నందగిరి స్వప్న,సీనియర్ అధ్యాపకురాలు సుంక సంగీత,గూల్ల మౌనిక, ఫౌండేషన్ సభ్యులు ప్రశాంత్,హరీష్, తిరుపతి, రాణా ప్రతాప్ సింగ్, నవీన్, సాయి కృష్ణ వాలంటీర్లు గ్రామ యువత, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలు పోయిన వ్యక్తి కి జైపూర్ ఫుట్ అందజేత


- ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు
- కో-ఆర్డినేటర్ గాదె గుణసాగర్



**జమ్మికుంట,మార్చి25( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీ చెందిన వడ్లూరి పోచయ్య అనే కార్మికునికి ప్రమాదవశాత్తు కుడికాలు కోల్పోయి ఇబ్బంది పడుతుండగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న పరికిపండ్ల నరహరి ఆదేశాల మేరకు ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ జైపూర్ ఫుట్ అందజేశారు.. పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో శ్రీ భగవాన్ మహవీర్ ట్రస్ట్ హైదరాబాద్ సౌజన్యంతో పోచయ్య కి జైపూర్ ఫుట్ ను అందించినట్లు తెలిపారు..గత పది సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ వరంగల్ జిల్లాలో విద్యా వైద్యం, ఉపాధి కార్యక్రమాలను చేస్తున్నామని, మధ్యప్రదేశ్ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తూ జన్మభూమి పై మమకారంతో సేవ చేయడం సంతోషంగా ఉందని గుణసాగర్ అన్నారు.

## ఈనెల 29న గొర్రెల మేకల వారసంత వేలంపాట

- వేలంపాటలో పాల్గొనేవారు 20వేల డిపాజిట్ చెల్లించాలి
- సుందరగిరి గ్రామపంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్ వెల్లడి



**చిగురుమామిడి మార్చి 25(ప్రజా జ్యోతి ):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ప్రతి శుక్రవారం నిర్వహించే గొర్రెల, మేకల వారసంత వేలంపాటను ఈనెల 29న సుందరగిరి గ్రామపంచాయతీ యందు నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ .కార్యదర్శి అజయ్ మాట్లాడుతూ వారసంత వేలం పాట 3లక్షల 33వేల 3వందలుగా నిర్ణయించామని,20వేల రూపాయలు డిపాజి ట్ చేసిన అనంతరమే ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనాలని చెప్పారు.వేలం పాటను దక్కించుకున్న వ్యక్తులు ఒక సంవత్సరంపాటు వారసంతను నిబంధనలకులోబడి నడుపుకోవాలని అన్నారు.వేలంపాట దక్కించుకున్న వారు అందులో సగం డబ్బులను చెల్లించాలని,కొనుగోలుదారుల నుండి ఒక్కో గొర్రె,మేకకు వంద రూపాయల చిట్టి మాత్రమే తీసుకోవాలని పేర్కొన్నారు.వార సంత వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే గ్రామపంచాయతీ అనుమతితో నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.

## బోయిని అశోక్ కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి

- చిలకమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఓదార్చిన నాయకులు



**చిగురుమామిడి మార్చి 25(ప్రజా జ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్ మాతృ మూర్తి బోయిని చిలకమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ లు అశోక్ తో పాటు వారి కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు.చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలోని బోయిని చిలుకమ్మ చిత్రపటానికి పూలమాలవేసి వెంకటరెడ్డి తో పాటు సిపిఐ నాయకులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ చిలుకమ్మ కమ్యూనిస్టు పార్టీ సభ్యురాలుగా పార్టీ కోసం పనిచేసిందని, గ్రామంలో ఏ ఎన్నికలు జరిగినా కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసేదని, తాను మొదటిసారి సర్పంచ్ గా ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు చిలుకమ్మ తో పాటు ఆమె భర్త వీరయ్య తనకు అండదండగా నిలిచాడని, గెలుపులో కీలక పాత్ర పోషించాడని, వారి కుమారులైన అశోక్,పటేల్ ఇద్దరూ సిపిఐ లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని, అశోక్ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా, పటేల్ రేకొండ గ్రామ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారని, వీరిద్దరూ పలు బాధ్యతలు నిర్వహిస్తూ గత 30 సంవత్సరాలకు పైగా పార్టీ కోసం పని చేస్తున్నారని, చిలకమ్మ పార్టీకి చేదోడు వాదోడుగా తన కుటుంబ సభ్యులను అర్థం చేసుకొని ఉండేదని అలాంటి ఆమె అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత బాధాకరమని పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పెద్దపల్లి మంచిర్యాల జిల్లాల కార్యదర్శి తాంద్ర సదానందం రామడుగు లక్ష్మణ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మేకల దాసు గడిపే మల్లేష్ కసిరెడ్డి మణికంఠ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి,జాగీరు సత్యనారాయణ, గూడెం లక్ష్మి మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్రకోల రాజయ్య బూడిద సదాశివ సీనియర్ నాయకులు తేరాల సత్యనారాయణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది తర్వాత తెలంగాణలో...

# హైవోల్టేజ్ పాలిటిక్స్!

- ప్రధాన పార్టీల కొత్త ప్లాన్స్ ఇవేనా?..
- విమర్శలు.. ప్రతి విమర్శలు, కౌంటర్లు.. ఎన్ కౌంటర్లతో ఇప్పటి వరకు సాగిన తెలంగాణ రాజకీయం
- ఇక కొత్త ట్రాక్ లోకి వెళ్లబోతోంది.



**ధర్మపురి /రాజేష్ బొంగురాల (మార్చి 25) ప్రజాజ్యోతి:** తెలుగు వారి కొత్త ఏడాది ఉగాది తర్వాత అంతా అంతా ఫేస్ టూ ఫేస్.. నెక్ టూ నెక్ అనేలా హై వోల్టేజ్ పాలిటిక్స్ సాగబోతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే ప్రధాన పార్టీలు తమ కొత్త అస్త్రాలను సిద్ధం చేసుకుంటుంటే వాటిని ఎదుర్కొనేందుకు ప్రత్యర్థులు కౌంటర్ ప్లాన్ లు రెడీ చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ కు ఇచ్చిన ఏడాది గవుదు ముగిసిపోవడంతో ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు అధికార పక్షంపై సై అంటే సై అనేలా రాజకీయం చేసేందుకు సై అంటున్నారు. మూడు ప్రధాన పార్టీల మధ్య పొలిటికల్ వార్ నేపథ్యంలో ఈసారి ఉగాది పొలిటికల్ పంచాంగంలో ఎలాంటి టర్న్ లు.. యూ టర్న్ లు మరెలాంటి ట్విస్ట్ లు ఉండబోతున్నాయనేది ఇంట్రెస్టింగ్ గా మారింది.

### మంత్రి వర్గ విస్తరణతో ప్రజా క్షేత్రంలోకి

ప్రజాక్షేత్రంలో పార్టీ కార్యక్రమాలను స్పీడప్ చేసేందుకు అధికార కాంగ్రెస్ ప్రణాళికలు రచిస్తోంది. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న మంత్రి వర్గ విస్తరణను దాదాపుగా ఉగాది నాటికి అటు ఇటుగా పూర్తి చేసి పార్టీ, ప్రభుత్వ పరంగా కొత్త జోష్ నింపేందుకు కసరత్తు చేస్తోంది. నామినేటెడ్ పదవులు, పీసీసీ కార్యవర్గ కూర్పు చేసి పార్టీ క్యాడర్ లో ఉత్సాహం నింపాలని చూస్తోంది. రాష్ట్రానికి కొత్తగా వచ్చిన ఏఐసీసీ ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సైలెంట్ గా తన పని తాను చేసుకుంటూ వెళ్తున్నారు. ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతం గా తిప్పికొడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా స్టేట్ పాలిటిక్స్ ను రంజుగా మార్చేందుకు హస్తం పార్టీ అవసరమైన ప్లాన్లు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

### కేసీఆర్ నయా స్కెచ్

బీఆర్ఎస్ సైతం ఉగాది అనంతరం సరికొత్త కార్యచరణతో ముందుకు రాబోతున్నట్లు తెలుస్తోంది. ఉగాది కంటే ముందే ఆ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు కారు పార్టీ సిద్ధం అవుతున్నది. పార్టీ ఆవిర్భావదినోత్సవం వేదికగా పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ కేసీఆర్ కీలక దిశానిర్దేశం చేయబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వ వైఫల్యాలు, నిర్ణయాలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తున్నా అధినేత కేసీఆర్ ప్రజా క్షేత్రానికి దూరంగా ఉండటం గులాబీ పార్టీకి పెద్ద మైనస్ అనే టాక్ వినిపిస్తోంది. దీంతో పార్టీ ప్లీనరీ తర్వాత నయా స్కెచ్ తో కేసీఆర్ పార్టీని ముందుకు తీసుకుపోబోతున్నా రనే చర్చ గులాబీ పార్టీలో వినిపిస్తోంది. అధికార కాంగ్రెస్ రౌండప్ చేసేలా కొత్త కార్యచరణను సిద్ధం చేసుకుని ఉగాది తర్వాత ఆచరణలో పెట్టి పెట్టేందుకు గట్టి ప్రయత్నాలు ఉండబోతున్నట్లు చర్చ జరుగుతోంది.

### బీజేపీని ఊరిస్తున్న కొత్త బాస్ పోస్టు

తెలంగాణ బీజేపీలో రోజు రోజుకు కొత్త ఊపు కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో తన కెపాసిటీని పెంచుకుంటూ వస్తున్న బీజేపీలో కొత్త బాస్ అంశం ఇప్పటికీ ఊరిస్తూనే ఉంది. రాష్ట్ర రథసారథిగా కొత్త వ్యక్తి నియామకం దాదాపు ఖరారైందని ఏ క్షణమైనా రాష్ట్ర అధ్యక్షుడి పేరును పార్టీ పెద్దలు అనౌన్స్ చేస్తారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ విజయాలతో జోరుమీదున్న కమలం పార్టీలో కొత్త అధ్యక్షుడు నియామకం ఆసక్తిని పెంచుతోంది. ఈ విషయంలో చాలా కాలంగా ఏకాభిప్రాయం కోసం ప్రయత్నాలు చేస్తున్న బీజేపీ.. సుదీర్ఘ కసరత్తు, సంప్రదింపుల అనంతరం కొత్త అధ్యక్షుడి పేరును ఉగాది వరకు ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర నేతలకు ఇప్పటికే అమిత్ షా టార్గెట్ విధించారు. ఇటీవల తనతో భేటీ అయిన రాష్ట్ర నేతలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం తద్వారా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కించుకోవడమే టార్గెట్ గా పెట్టుకోవాలని స్టేట్ లీడర్స్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర బీజేపీకి కొత్త బాస్ నియామక ప్రక్రియ జరిగిపోతే ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్ పై బీజేపీ సరికొత్త ఉత్సాహంతో రాజకీయం సాగించనుందనే చర్చ జరుగుతోంది.

## సీసీ కెమెరాల తీగలను తొలగించిన వారి పై కేసు నమోదు

- మున్సిపల్ ఏఈ అనిల్ తో పాటు సిబ్బంది నక్క భూంరాజ్, జాకీలపై.
- సోమవారం కేసు నమోదు చేసినట్టు పట్టణ సిఐ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.



**జగిత్యాల క్రైమ్,మార్చి 25,(ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణ పరిధిలో మున్సిపల్ అధికారులు 2023 లో టియుఎఫ్ఐడిసి నిధులతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయగా.వీరు ముగ్గురు పాత బస్ స్టాండ్, లడ్డు ఖాజా, బాలాజీ థియేటర్, తహసీల్ చౌరస్తా, న్యూ బస్ స్టాండ్, తీన్ ఖని, మంచినీళ్ల భావి చౌరస్థాల్లో ఏర్పాటు చేసిన.సిసి కెమెరాల ఫైబర్ కేబుల్లను కట్ చేసి సుమారు రూ 60,000 నష్టం కలిగించారన్నారు.దీంతో పట్టణ పరిధిలో సిసి కెమెరాలు పని చేయడం లేదన్నారు.ఈ విషయమై విచారణ జరుపగా మేమే కేబుల్లను కత్తిరించామని ఈ ముగ్గురు తెలిపారు, వీరిపై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

## అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జగిత్యాల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఉలి బాడిస ఉద్యమం





**జగిత్యాల టౌన్, మార్చి25, ప్రజాజ్యోతి:** మంగళవారం రోజున జగిత్యాలలోనీ పొన్నాల గార్డెన్లో అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ ఉలి బాడిస ఉద్యమం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు వ్యవస్థాపకులు ఆచార్య పున్నమాచార్య రాష్ట్ర అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వారు మాట్లాడుతూ విశ్వకర్మా కుల వృత్తులు ఏ విధంగా నష్టపోతున్నాయో మనకి విశ్వకర్మియా ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆధారిత శాఖ పారిశ్రామిక శాఖకి అనుసంధానం చేయాలి అని ఉద్యమించాలని చెప్పారు దేశానికి వెన్నుముకగా ఉన్న రైతు అయితే ఆ రైతుకు కమ్మరి వడ్రంగి మన విశ్వకర్మలు వెన్నుముక అని చాటి చెపుతూ ఉచిత విద్యుత్ ఇవ్వాలి మరియు మాకులవృత్తులు మేమే చేసుకునేలా అలాంటి జీవో రుపొందించి అమలు పరచాలని కులవృత్తులను రక్షించుకోవడానికి ఇతర వారి చేతిలోకి వెళ్లకుండా కాపాడుకోవడానికి పుట్టినదే ఈ ఉలి బాడీస ఉద్యమం అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు చింతల రాజేశ్వర్ ఉపఅద్యక్షులు గజోజు సంతోష్ కుమార్/రంజిత్ నరేష్ ప్రధాన కార్యదర్శి బొమ్మేనా జెలెందర్ జిల్లా సహ కోశాధికారి ఉంగరాల రాకేష్/రమేష్ జగిత్యాల నగర అధ్యక్షులు మండల అధ్యక్షుడు పాల్గొన్నారు.

## ఈత కోసం చెరువులో దిగి గల్లంతు అయినా బాలుడు



**ధర్మపురి (మార్చి 25) ప్రజాజ్యోతి :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండలం రంగధాముని పల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల నరేష్ ఈత కోసం రంగధాంపల్లి చెరువులో దిగి గల్లంతు అయినాడు.వివరాలలోకి వెళ్తే రంగధామునిపల్లి గ్రామానికి చెందిన 8వ తరగతి చదువుతున్న బాలుడు నేరెళ్ల నరేష్(12సంవత్సరాలు)మంగళవారం రోజు మధ్యాహ్నం అందాద 2 గంటల సమయంలో ఈత కోసమని రంగధామునిపల్లి చెరువులో దిగి నీటిలో మునగగా అతనికి ఈత రాకపోయేసరికి చెరువులో గల్లంతయ్యాడని, అతని తండ్రి నేరెళ్ల పోచయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి ఎస్ఐ చిర్ర సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది తెలిపారు.

## జగిత్యాల జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ)3 వ మహాసభ సన్నాహక సమావేశం



**జగిత్యాల టౌన్, మార్చి25, ప్రజాజ్యోతి:** టీయూడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లాశాఖకు త్వరలో జరగబోయే మూడవ మహాసభకు సంబంధించిన సన్నాహక సమావేశం జగిత్యాల జిల్లా కేంద్రం లోని ప్రెస్ క్లబ్ సొంత భవనంలో మంగళవారం సమావేశం జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. సురేంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎన్నికల కార్యాచరణ, నిర్వహణకు సంబంధించిన ఆహ్వాన కమిటీ నియమించారు. ఈ కమిటీలో జాతీయ కౌన్సిల్ సభ్యులు సభ్యులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతోపాటు 9 మంది ప్రధాన పత్రికల స్టాఫ్ రిపోర్టర్లు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి, రాష్ట్ర నాయ కుల వారి అనుకూల సమయం కేటాయించడం గురించి జిల్లా నాయకత్వం వారిని సంప్రదించి మహాసభ తేదీని ఖరారు చేయుటకు ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, ఏ ప్రదీప్ కుమార్ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి ఇమ్రాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, నక్క లక్ష్మణ్ యాదవ్, లతోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల కు చెందిన ప్రెస్ క్లబ్ బాధ్యులు జిల్లాలోని స్టాఫ్ రిపోర్టర్లు పాల్గొన్నారు.

## సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి లో జమ్మికుంట యువజన కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట, మార్చి25, (ప్రజాజ్యోతి ):** ఢిల్లీ జంతర్ మంతర్ లో మార్చ్ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, నిరుద్యోగుల పక్షాన ఉద్యోగం ఇవ్వండి సంకెళ్ళు కాదు అంటూ నినాదాలు ఇచ్చి పార్లమెంటు ను ముట్టడి చేసిన కార్యక్రమంలో జమ్మికుంట యువజన కాంగ్రెస్ నాయకులు మంగళ వారం పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం నియంతృత్వం పరి పాలనకు వ్యతిరేకంగా, అన్ని రాష్ట్రాల నుండి యూత్ కాంగ్రెస్ నాయకులు వేలాదిగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మత్తుకు బానిసలుగా మార్చి నిరుద్యోగ జీవితాలతో ఆటలాడుద్దొని హెచ్చరించారు. బీజేపీ నియంతృత్వ పోకడలకి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ మరియు ఇంచార్జి కృష్ణా అల్లవారు ఆదేశాల మేరకి తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సురభి త్రివేది ఆధ్వర్యంలో ఢిల్లీలో జరగిన "సంసద్ ఘోరావ్" పార్లమెంట్ ను ముట్టడి చేసి యువజన కాంగ్రెస్ ఐక్యతను చాటారు.. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్, కార్తీక్ పాల్గొన్నారు.

# మిల్లెట్ ఆధారిత ఆహార ఉత్పత్తుల పైన క్షేత్ర పర్యటన

- **15రోజులపాటు 60మంది మహిళలకు శిక్షణ**

**రాజన్న సిరిసిల్ల మార్చి 25 (ప్రజా జ్యోతి) :** రాజన్నసిరిసిల్ల జిల్లా నుండి వేములవాడ మండలంలోని అనుపురం,రుద్రవరం గ్రామాల నుండి 40మంది స్వశక్తి మహిళలను మహబూబాద్ జిల్లాలోని పెద్ద వంగర గ్రామంలోని నాబార్డ్ ఏర్పాటు చేసిన సోలార్ డ్రైవర్ మిల్లెట్ క్రిటికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ యూనిట్ ను మంగళవారం సందర్శించారు.నాబార్డ్ వారి సహకారంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వశక్తి మహిళలకు 15రోజులపాటు 60మంది మహిళలకు మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల పైన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.వీటితో పాటు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ మార్కెటింగ్ పైన అవగాహన కార్యక్రమాలను రిసోర్స్ పర్సన్స్ ద్వారా ఇప్పించడం జరిగిందన్నారు.మహబూబాబాద్ జిల్లాలోని పెద్ద వంగరలో







మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల కేంద్రాన్ని సందర్శించడం జరిగిందన్నారు. అలాగే రిసోర్స్ పర్సన్ లత మాట్లాడుతూ మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులకు మార్కెట్లో చాలా మంచి డిమాండ్ ఉందని,ఈ రోజుల్లో ఆరోగ్యపరమైన అంశాలలో మిల్లెట్ ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం జరుగుతుందన్నారు. మార్కెటింగ్ ఫ్లిప్కార్ట్,అమెజాన్ ఓఎన్డిసి ప్లాట్ఫార్మ్స్ తో పాటు వాట్సాప్ ఫేస్బుక్ లలో కూడా మహిళలు మార్కెటింగ్ చేసుకునే అవకాశాలను కల్పించడం జరిగిందన్నారు.కావున ఒకసారి తయారుచేసిన మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులను మార్కెట్లోకి మంచి బ్రాండింగ్ తో మార్కెటింగ్ చేయడం వల్ల వాటిని మంచి రేటు రావడం జరుగుతుందన్నారు.మిల్లెట్ బిస్కెట్స్ మిల్లెట్ లడ్డు మిల్లెట్ కేకు మిక్స్డ్ లడ్డు,మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులై న మిల్లెట్ బాత్ మిల్లెట్ బాస్ ఉంది మొదలైన ఉత్పత్తులను తయారు చేసి శ్రీరాజ రాజేశ్వర ఎస్ హెచ్ జి బ్రాండ్ పేరుతో అమ్మడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్,జన వికాస ప్రతినిధులు పెసర రాజు,సుష్మిత, బైరి రాజేష్ కన్నా, రిసోర్స్ పర్సన్ లత స్వశక్తి సంఘాల సభ్యులు 40మంది పాల్గొన్నారు.

## పశువుల అంగడి, తై-బజార్ ఫీజులు వసూలు బహిరంగ వేలము వాయిదా

- **సరైనా కోరం లేక మార్చి27కి వాయిదా**
- **మున్సిపల్ కమిషనర్ ఆయాజ్**



**జమ్మికుంట, మార్చి 25( ప్రజాజ్యోతి ):** మున్సిపాలిటిలో మంగళ వారం జరగాల్సిన పశువుల అంగడి, తై బజార్ ఫీజులు వసూలు బహిరంగ వేలం వాయిదా పడినట్లు మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ తెలిపారు.. మంగళవారం నిర్వహించిన వేలములో 9 మంది మాత్రమే హజరు కాగా సరైన కోరము లేదని మార్చి27న మధ్యాహ్నం 3గంటలకు మళ్ళీ బహిరంగ వేలం ఉంటుందని పేర్కొ న్నారు.. వేలములో పాల్గొనే వారు కమిషనర్, పురపాలక సంఘం–జమ్మికుంట పేరున ఏదైనా జాతీయ బ్యాంకు 2లక్షల డి.డి. రూపకముగా మార్చి26న సాయంత్రం 4 లోగా కార్యాలయములోని పౌర సేవా కేంద్రములో సమర్పించగలరని తెలిపారు.

## ఐఎన్ టియుసిఎఫ్, అధ్యక్షుడుగా అంబాల శ్రీనివాస్ ఎన్నిక

- **కార్మికుల సమస్యల పట్ల నా వంతు కృషి చేస్తా**
- **నూతన అధ్యక్షుడు అంబాల శ్రీనివాస్**




**జమ్మికుంట,మార్చి25, ప్రజా జ్యోతి :** కరీంనగర్ జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షు డు గా వీణవంక మండలం బేతీగల్ గ్రామానికి చెందిన అంబాల శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా నియమించినట్లు తెలంగాణ రాష్ట ఐ ఎన్ టి యు సి ఎఫ్, అధ్యక్షుడు మురారి బుద్ధరం, రాష్ట్ర ఉపాధ్యక్షులు జిర్లపెల్లి రాజు తెలిపారు..ఈ సందర్భంగా అంబాల శ్రీనివా స్ మాట్లాడుతూ..నా నియామకానికి కృషి చేసిన కార్మిక సంఘం నాయకులకు, వివిధ ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ నియామకం ద్వారా అసంగటిత కార్మికులకు, సంగటిత కార్మికుల సమస్యలను, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

## హరీష్నపల్లి శ్రీనివాస్ మరణించడం తీరని లోటు

- **అంతిమయాత్రలో పాల్గొన్న బంధుమిత్రులు**



**రామగిరి, మార్చి 25 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామంలో హరీష్నపల్లి శ్రీనివాస్ మరణించడం తీరని లోటని తన బందు మిత్రులు కన్నీటి పర్యంత మయ్యారు.మంగళవారం మృతుడు శ్రీనివాస్ అంతిమ యాత్రలో గ్రామ ప్రజలతో పాటు కుల బంధవులు వేలాదిగా తరలివచ్చారు. గుంజ పడుగు పద్మశాలి సేవ సంఘం అధ్యక్షుడు దుస్సా సారయ్య శ్రీనివాస్ మృతి పట్ల తీవ్ర విచారణ వ్యక్తం చేశారు.శ్రీనివాస్ మనసు చిన్నపిల్లాడిలా ఉంటుందని అందరితో కనివినిగా మిలుగుతూ గ్రామంలో అందరి మనసులో చోటు చేసుకున్నాడు. అతని మరణం ఇప్పటికీ నేను జీర్ణించుకోలేకపోతున్నానని ఆయన ఆవేదన కు గురయ్యాడు. గ్రామ ప్రజలతో పాటు బి.రమేష్,ఆర్ సమ్మయ్య, ఏ. రాయమల్లు, యు. పోశం, బి.సారయ్య, బి.మల్లేష్, దుస్సా శేఖర్, దుస్సా వేణు, నల్ల శీను గ్రామస్థులు, బందు మిత్రులు అధిక సంఖ్యలో అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## ఆర్జీ-3 ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యం ముందస్తుగా సాధన



**రామగిరి, మార్చి 25 (ప్రజాజ్యోతి) :** రామగుండం–3 ఏరియా సింగరేణి సంస్థ 2024–25 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 62.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని ఏడాది ముగిసేందుకు ఏడు రోజుల ముందే 62.5003 పూర్తి చేసింది. ఈ విజయం పై ఆర్జీ –3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఈ సాధనలో పాలుపంచుకున్న అధికారులను, ఉద్యోగులను అభినందించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్లు డి. సత్యనారాయణ రావు, ఎల్.వి. సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు అందించిన మార్గదర్శకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే, ఈ లక్ష్య సాధనలో సహకరించిన కార్మిక సంఘాల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పరిసర ప్రాంతాల ప్రజలు, కాంట్రాక్టర్లు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం–3 ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని ముందుగానే సాధించడం సింగరేణి సంస్థకు గర్వకారణం. ఇది సంస్థ యొక్క సమిష్టి కృషి, సమర్థ నాయకత్వం, ఉద్యోగుల నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.